## జిల్లా వార్తలు

# కావలిలో నీటికి కట కట

కావలి పట్టణంలోని పలు ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటి బావులు ఎండిపోవడంతో నీటి సమస్య తీవ్రమైంది. గుక్కెడు నీళ్లకోసం ప్రజలు కిలోమీటరుపైన నడచి వెళ్లి తెచ్చుకోవాల్సిన స్థితి దాపురించింది. ఎండలకు పట్టణంలోని బావులన్నీ ఎండిపోయాయి. మునిసిపల్ కొళాయిలు, బోర్లలో కూడా నామమాత్రంగా నీరు రావడంతో చాలీ చాలని నీళ్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వెంగళరావు నగర్, తుఫాన్‌నగర్, ఇందిరానగర్ ప్రాంత

### ఎండిన బావులు, బోర్లు

వాసులు నీటికోసం సైకిళ్లకు బిందెలు కట్టుకొని కిలోమీటరుపైన వున్న రామమూర్తిపేటలోని పంపింగ్ స్టేషన్ వద్దకు వెళ్లి నీరు పట్టుకు పోవడం నిత్య కృత్యమయ్యింది. కచ్చేరిమిట్టవాసులు నీటి కోసం ఎమ్మార్వో కార్యాలయంలోని బావి, మరికొన్ని ప్రైవేటు కొళాయిల వద్దకు పరుగులు తీస్తున్నారు. ఈ విధంగా గుక్కెడు నీళ్లకోసం దూరం వెళ్లి తెచ్చుకోను అన్ని పనులు మానుకోవాల్సి వస్తోంది. ఈ విధంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నా మునిసిపాలిటీ మాత్రం నీటి సమస్యపై దృష్టి సారించకపోవడం పట్ల ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో నీటి సమస్య వున్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### రిలయన్స్‌కు బిఎస్ఎన్ఎల్ ప్రచారం

రిలయన్స్ మొబైల్ ఫోన్ సేవలు బాగుంటాయని, ఈ సంస్థకు చెందిన ఫోన్స్ తీసుకోండని ప్రభుత్వరంగ సంస్థ బిఎస్ఎన్ఎల్ డివిజనల్ ఇంజనీరుగా పని చేసే నరసింహారావు కావలిలో పలువురికి సలహా ఇస్తున్నారు. కావలి పట్టణానికి చెందిన ఒక విద్యాసంస్థ ఫోన్ సరిగా పని చేయకపోవడంతో గత నెలరోజులుగా డి.ఇ. నుంచి జిఎం వరకు ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. డిఇ నరసింహారావుని ఫోన్ మరమ్మత్తు చేయడంలో ఎందుకు ఆలస్యం జరుగుతుందని బాధితులు ప్రశ్నించగా మా సంస్థ సేవలు బాగుండవు, రిలయన్స్ సేవలు బాగుంటాయి, ఆ ఫోన్లు తీసుకోండి. మీరు కోరుకున్నట్లు సర్వీసు చేస్తారు వారు, గ్రామీణ ప్రాంతాలలో 20శాతం ఫోన్ కనెక్షన్స్ ఇవ్వాల్సి వుండగా పట్టణాలకే పరిమితమవుతున్నారంటూ ఉపన్యాసమిచ్చారు. తమ దగ్గర చాలినంత మంది సిబ్బంది లేరని అందుకనే ఫోన్ రిపేరు చేయడం ఆలస్యం అవుతుందని తేల్చి చెప్పేశారట. బిఎస్ఎన్ఎల్ సంస్థలో పనిచేస్తూ ప్రైవేటు సంస్థకు ప్రచారం చేస్తూ బాధ్యతా

తొరవ 7పేజీలో

# దొరికిన ట్రాన్స్‌కో ఇంటి దొంగలు

కంచె చేను మేసిన చందాన ట్రాన్స్‌కో సిబ్బందే అవినీతికి పాల్పడుతూ విద్యుత్ చౌర్యాన్ని ప్రోత్సహించడంతో విడవలూరు మండలంలో యధేచ్ఛగా విద్యుత్ చౌర్యం జరుగుతుంది. విడవలూరు మండలం పార్లపల్లి గ్రామంలో ఇటీవల ట్రాన్స్‌కో విజిలెన్స్ సిబ్బంది జరిపిన దాడులలో కొత్తరకం చౌర్యం బైటపడడం ట్రాన్స్‌కో ఎ.ఇ. గౌరీశంకర్, అసిస్టెంట్ లైన్‌మెన్‌ను సస్పెండ్ చేశారు. అక్రమ కనెక్షన్‌కు ఏకంగా మీటరు బిగించి విద్యుత్ చౌర్యాన్ని సిబ్బందే ప్రోత్సహించారు. కనెక్షన్ మంజూరు అయితే కాని సెక్షన్ ఆఫీసర్ అయిన ఎఇ సర్వీసు నెంబరు వేసి మీటరు జారీ చేసి, రిజిష్టర్‌లో మీటర్ నెంబర్ నోట్ చేసి సంబంధిత ఎ.ఎల్.ఎమ్.కి మీటరు అందచేయాలి. ఇవన్నీ లేకుండా మీటరు అమర్చారంటే సిబ్బంది ఎంత బరితెగించి లంచాలు మేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.

విడవలూరు ట్రాన్స్‌కో ఎ.ఇ. సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదు. ప్రతి పనికి పెద్ద మొత్తంలో లంచాలు గుంజడం ఈయన హాబీ. నెల్లూరులో కాపురముంటూ, నిత్యం క్లబ్‌లలో పేకాట ఆడుతూ, పనులన్నీ సెల్‌ఫోన్ ద్వారా క్రిందిస్థాయి సిబ్బందికి పురమాయిస్తూ మాటవినని వారిని ఇబ్బంది పెడుతుంటాడని ఆరోపణలున్నాయి. ముఖ్యంగా ఈ అధికారి ఊటుకూరు, విడవలూరు, పార్లపల్లి గ్రామాలకు సంబంధించిన సిబ్బందితో సన్నిహితంగా వుంటూ వారి ద్వారా ముడుపులు స్వీకరిస్తూ మిగతా సిబ్బందిని చిన్నచూపు చూస్తున్నాడని విమర్శలున్నాయి. విడవలూరు, వావిళ్ళ, దంపూరు, ఊటుకూరు, దండిగుంట, రామతీర్థం వంటి గ్రామాలలో సిబ్బంది నెల మామూళ్లు తీసుకుంటూ రొయ్యల గుంటలకు అక్రమ కనెక్షన్లు ఇచ్చి విద్యుత్ చౌర్యాన్ని ప్రోత్సహిస్తున్నారని సిబ్బం

### పట్టుకొంది ట్రాన్స్‌కో విజిలెన్సే!

దిలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఊటుకూరు గ్రామంలో అధికంగా అక్రమ కనెక్షన్లు వున్నట్లు సమాచారం. అక్కడి ఎఎల్ఎమ్, ఎ.ఇ.పై పెత్తనం చేస్తారని అతను ఏమిచేసినా ఎఇ పెదవి విప్పడని మిగతా సిబ్బంది వాపోతున్నారు. ఈ గ్రామాలలో ఒక్క క. కనెక్షను తీసుకొని అదనంగా మరో రెండు మూడు మోటార్లు ఉపయోగించి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారట. వీటన్నింటిపై విజిలెన్స్ చిత్తశుద్ధితో దాడులు జరిపితే ఈ సెక్షన్‌లో జరిగే అవినీతి భాగోతాలు బైట పడతాయి. ట్రాన్స్‌కో ఎస్ఇ ఇక్కడ జరుగుతున్న అవినీతి వ్యవహారాలపై దృష్టి సారించాల్సివుంది.

### జనచైతన్య యాత్రలో గొడవ

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే జనచైతన్య యాత్రలను అడ్డుకొన్న సంఘటన బాలాయపల్లి మండలం పెరిమిడి గ్రామంలో జరిగింది. సోమవారం సిడా జకవర్గ కమిటీ సభ్యురాలు రాయి దేవికా చౌదరి నేతృత్వంలో తెలుగుదేశం కార్యకర్తలు చిలమనూరు, గొల్లగుంట గ్రామాల్లో జనచైతన్య యాత్రలు ముగించుకొని పెరిమిడి గ్రామంలో ప్రవేశిస్తుండగా కొందరు పార్టీ కార్యకర్తలు అడ్డుకొన్నారు. తమ నాయకుడు నల్లబోయల మురళి అనుమతి లేకుండా గ్రామంలోకి ప్రవేశించడానికి వీలులేదని కత్తులు, కటార్లు బయటకు తీశారట. ఈ వ్యవహారంపై దేవికాచౌదరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, సినీనటి శారద వ్యవహార్శైలి వల్ల కొన్ని గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకుల మధ్య విభేదాలు పొడచూపుతున్నాయి.

### ముఖ్యమంత్రి పేరిట పొలం నాశనం

ముఖ్యమంత్రి హెలికాఫ్టర్ దిగడం కోసం ఒక రైతు పొలాన్ని వాడుకొని ఆ తర్వాత దాన్ని చదునుచేసి ఇవ్వక పోవడంతో ఆ రైతు కుటుంబం అల్లాడు

తొరవ 11పేజీలో


## పంచమ వర్ధంతి స్మృత్యంజలి



జననం: 24.9.1922 మరణం: 20.6.1998

కీర్తి శేషులు, మాననీయ

# పర్వతరెడ్డి బాబుల్‌రెడ్డి గారు

(మాజీ రాజ్యసభ సభ్యులు, హైదరాబాద్)

మీరు మమ్మల్ని వీడి పరలోకాలకు వెళ్లి 20.6.2003తేది నాటికి ఐదు సంవత్సరాల కాలం గడిచిపోయింది. అయినా ప్రతినిత్యం మీరు మా స్మృతిపథంలో మెదలుతూనే వున్నారు. మా ప్రతిపనిలో వెన్నుతట్టి ప్రోత్సహిస్తూనే వున్నారు. మీ ఆదర్శాల బాటలో మా ప్రగతికి బాటలు వేసుకొని పయనిస్తున్నాం.

సర్వాంతర్యామి ఆ భగవంతుడు మీ పవిత్రాత్మకు శాంతిని, మీ కుటుంబానికి మనశ్శాంతిని, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ...

సదా మీ సంస్మరణలో...

కీ.శే.డా॥ కేతిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి (మేనల్లుడు)

కుమారులు
కేతిరెడ్డి వేణియర్‌రెడ్డి, B.E.,(USA)
డాక్టర్ కేతిరెడ్డి రామశాయి M.D.,

కేతిరెడ్డి రామకోటారెడ్డి (మేనల్లుడు)
కేతిరెడ్డి ఉషారాణి
డా॥ కేతిరెడ్డి కళాధర్, M.S.(Surgery)
కేతిరెడ్డి శశిధర్, B.E.,(Computers), M.B.A.

సాధారణ విద్యార్థులతో అసమాన ఫలితాల సృష్టికర్త శ్రీ శశికాంత్‌రెడ్డి గారి సారధ్యంలో నిర్వహించబడుతున్న సంస్థ

# లెండి డిగ్రీ కళాశాల

(Affiliated to S.V. University, Tirupati)

హరనాథపురం, నెల్లూరు. ఫోన్: 2346485

| | | |
|---|---|---|
| హాజరైనవారు | : | 65 |
| Distinction | : | 21 |
| First Class | : | 26 |
| Second Class | : | 9 |
| ఉత్తీర్ణతా శాతం | : | 86% |

కేవలం ప్రతిభావంతులకే పరిమితం కాక అతి సామాన్య విద్యార్థులతో సాధించిన అసాధారణ ఫలితాలివి.

## Distinction



V.Anitha 301134701 · G.Supriya 301134705 · S.Neeraja 301134708 · Ch.Sravanthi 301134710 · M.Ankoji Rao 301134715 · S.Charan Kumar 301134719 · Ch. Kesava 301134725 · Sk.Muzamil 301134728 · V.Mallikarjuna 301134730 · G.Narasimha Reddy 301134734 · S. Prasad 301134735 · G.Rama Kishore 301134736 · K.Satish 301134739



Sk.Shafi 301134740 · N.V.S.Pradeep 301134746 · K.Soujanya 301134749 · B.Suhasini 301134750 · M.Venkat Rao 301134752 · A.Yuva Sekhar 301134756 · P.Surya Narayana 301134763 · K.Kranthi 101134701

## 1st Class



G.Amarendra 301134702 · A.Chakradhar 301134703 · Y.Keerthi 301134704 · B.Hari Krishna 301134707



B.Pavani 301134709 · M.Sowmya 301134711 · Sk.Rasool 301134712 · Ch.Sai Manoj 301134713 · P.Anil 301134714 · Md.Kaleem 301134716 · V.Aparna 301134718 · P.G.Sarath 301134720 · N.Hari Krishna 301134721 · K.Kamakshaiah 301134726 · K.Kiran Kumar 301134727 · M.Manohar 301134731 · Y.Mahendra 301134732



Sk.Nooruddin 301134733 · P.Sudheer Babu 301134743 · K.C.Sekhar Reddy 301134704 · M.Sreecharan 301134747 · K.Venkat Ramana 301134751 · Sk. Rafi 301134757 · M.Srinivasulu 301134765 · V.Suresh Babu 301134766 · Ch.Suman Kumar 301134768

బస్సు సౌకర్యం, ప్రత్యేక హాస్టల్ వసతి కలదు.

డిగ్రీతోపాటుగా: B.Ed., PG-CET, I-CETలకు శిక్షణ

వివరములకు: కె. శశికాంత్‌రెడ్డి, సెక్రటరీ & కరస్పాండెంట్

2003-2004 సం॥ అడ్మిషన్లు జరుగుచున్నవి

---

నూతన ప్రారంభోత్సవ ఆహ్వానం

తేది 23-6-2003 సోమవారం ఉదయం గం॥ 10-45 నుండి 11-30 ని॥ల మధ్య


# భాస్కర్‌రెడ్డి హాస్పిటల్స్

(రిజిడ్ హాస్పిటల్స్ & లైఫ్‌లైన్ క్లినిక్, చెన్నై వారి అనుబంధ సంస్థ)

మూడుపాళ్ల రోడ్డు, సుబ్రహ్మణ్యస్వామి గుడి ప్రక్కసందు చివర, (సండే మార్కెట్) అశ్విని డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రక్కన, గాంధీనగర్, నెల్లూరు. ఫోన్: 2302111

**హాస్పిటల్ ప్రారంభకులు**

శ్రీ డా॥ జెట్టి శేషారెడ్డి గారు, M.B.B.S.,
సూపరింటెండెంట్,
పి.వి.రామచంద్రారెడ్డి పీపుల్స్ పాలిక్లినిక్
నెల్లూరు



**ఆపరేషన్ థియేటర్ ప్రారంభకులు**

శ్రీ డా॥ జె.యస్.రాజ్‌కుమార్ గారు,
M.S., FRCS(Eng)FRCS (Ed)
FRCS (Glasgow) FRCS (Ireland)
చైర్మన్ & చీఫ్ సర్జన్,
రిజిడ్ హాస్పిటల్స్ & లైఫ్‌లైన్ క్లినిక్, చెన్నై

## Centre for Laparoscopic & Endoscopic Surgery, Obstetrics & Gynaecology & Paediatrics.

### ప్రత్యేక సదుపాయాలు

- జనరల్ సర్జరీ, సర్జికల్ గాస్ట్రోఎంటరాలజీ
- ఎండోస్కోపి
- లాపరోస్కోపిక్ ఎడ్‌హెసియోలైసిస్
- లాపరోస్కోపిక్ అంబ్లికైల్ హెర్నియా రిపేర్
- లాపరోస్కోపిక్ గాల్‌బ్లాడర్ ఆపరేషన్
- లాపరోస్కోపిక్ అపెండిక్స్ ఆపరేషన్ (24గం॥ కడుపునొప్పి శస్త్ర చికిత్స)
- థైరాయిడ్ సర్జరీ
- రొమ్ము సంబంధించిన వ్యాధుల ఆపరేషన్లు
- 24గం॥ గర్భిణి స్త్రీలకు వైద్య సదుపాయాలు
- గర్భకోశ వ్యాధుల శస్త్ర చికిత్స
- సంతానం లేని వారికి ప్రత్యేక చికిత్స
- లాపరోస్కోపిక్ హిస్టరెక్టమి (గర్భకోశ ఆపరేషను)
- లాపరోస్కోపిక్ ఒవేరియన్ శస్త్ర చికిత్స
- 24గం॥ పురిటి కందులకు వైద్య సదుపాయము
- ఇంక్యుబేటర్ ఫెసిలిటి
- నెలల నిండక ముందు పుట్టిన పిల్లలకు ప్రత్యేక సదుపాయము.
- ఫోటోథెరఫి (పురిటికందులకు వచ్చే పచ్చకామెర్లకు ప్రత్యేక చికిత్స)
- బ్లడ్ ఎక్ఛేంజ ట్రాన్స్‌ఫ్యూజన్ (రక్తమార్పిడి సదుపాయము)

**డా॥ సి.భాస్కర్‌రెడ్డి** M.B.B.S.,M.S.,(జనరల్ సర్జన్)
జనరల్ & లాపరోస్కోపిక్ సర్జన్ & ఎండోస్కోపిస్ట్

**డా॥ సి. మధులత** M.B.B.S., D.G.O.
కాన్పులు మరియు గర్భకోశవ్యాధి నిపుణులు

**డా॥ యస్. రఘురామ్** M.B.B.S.,M.D.(Paed)
చిన్న పిల్లల వైద్య నిపుణులు

శుభాకాంక్షలతో...

మోహన్‌రెడ్డి జ్యూయలర్స్ — ప్రొ : మోహన్‌రెడ్డి, కాకర్లవారి వీధి, నెల్లూరు

రాజ్యలక్ష్మి ఫైనాన్స్ & పాన్ బ్రోకర్స్ — ప్రొ : రామిరెడ్డి, కాకర్లవారి వీధి, నెల్లూరు

హోటల్ రాజేష్ ఇంటర్నేషనల్ ఏ/సి — ప్రొ : సి.రాఘవరెడ్డి, శంకరాగ్రహారం, నెల్లూరు